# తేనెపల్కులు

శ్రీమతి వెంపటి జానకీపురుషోత్తంగారు

"నేనూ అలుకు నేందుకు వస్తాను ఉండలా అన్నయ్యా!"

"నేను వెళ్లడంలేదురా"

"మరి, ఎందుకు క్లాఫింగ్ దువ్వుకు చొక్కాయేసుకున్నావు?"

"ఊరికే నే"

"కాదు, అలుకు నేందుకు వెలతావు"

"వెడితే వెడతాను."

"నేను లావద్దూ?"

"వద్దు, అల్లరిచేస్తావు."

"తెయ్యనుగా!"

"తెయ్యవూ? అట్లాగేఅంటావు. వద్దుపో"

"ఊఁ...ఊఁ...చూలవేఅమ్మా అన్నయ్య"

"ఏమన్నాడు?"

"వెక్కిలిస్తున్నాడు."

"ఎందుకురా పాపాయిని వెక్కిరిస్తున్నావు?"

"లేదే, వాడుముద్దుగా తెయ్యనుగా అంటే మళ్లీ నేను అట్లాగేఅన్నానే. వెక్కిరించలేదే."

"నన్నుకూడా అలుకు నేందుకు తీసు కెల్లమని చెప్పవూ అమ్మా!"

"వాణ్ణికూడాతీసుకుని వెళ్లరా బాబూ."

"అక్కడ అల్లరిచేస్తాడేవాడు."

"తెయ్యనని తెప్పడంలేదుటే నేను?"

"ఇప్పుడిట్లాగే అంటాడు. అక్కడ కొంతసేపు వుండు ఆడుకుందుగాని అని తక్కినపిల్ల లెవరేనా అంటే వాళ్లనికొడతాడు."

"తప్పు, పాపాయి, కొట్టకూడదుఎవర్నీ."

"కొత్తనులే."

"కొట్టడుతీసుకువెళ్లరా"

"సరే, రా, పాపాయి, వెడదాం."

"ఉండు తల్లో చెండు పెత్తుకు వత్తున్నా."

"చప్పునరా."

"పదండి. పాపాయిని జాగ్రత్తరా బాబూ! పెందరాడేరండి. చీకటిపడకుండా రావాలి."

* * *

"ఆఁ.ఆఁ. పొయిలో పుల్లలు లాగుతున్నావుగా? పాపాయి!"

"లే, చూలవేఅన్నంఎల్లాపొంగుతోందో అమ్మా!"

"దూరంగావుండు. అవన్నీ నీవు తాకకూడదు, అన్నంపొంగి మీదపడుతుంది. అన్నంవుడికిందిపద."

"అయితే ఊడ్చి నాచిన్నపీట వేసుకోనా? అన్నంపెత్తావు మరి?"

"అదుగో చీపురుతో చెంబులన్నీ తోస్తున్నావు కదూ? వస్తున్నావుండు."

"నువ్వులాతే. నేనేంచేచానేం?"

"ఇంకా, ఏంచెయ్యాలేం? అన్నీ అల్లరిపన్లే. పప్పంతా పారపోశావు. పో అవతలికి."

"ఎక్కలికిపోనే? పక్కింతికిపోనా అమ్మా?"

"వద్దు."

"మరి?"

"ఒంటరిగాపోతే వీధిలో మోటార్లువస్తాయి."

"అయితే అన్నయ్యదగ్గిరకెల్లనా?"

"ఎందుకు? అక్కడకూడా అల్లరిచేసి వాడిపుస్తకాలు చింపడానికా? చూడు: మరీ చెప్పినకొద్దీ నీళ్లుముంచి పారపోస్తున్నావు."

"నీల్లు పాలపొయ్యలేదే. నీళ్లు తోచుకుంతున్నాను."

"ఇందాక నేను సోపురుద్ది నీళ్లుపోస్తే మళ్లీ పోసుకుంటున్నావా? పద. నాన్నగారు పిలుస్తున్నారు."

"నాన్నారు పిలుత్తున్నారా?"

"అవును పద."

"మలి, బూ తినొద్దూ?"

"నేపిలుస్తాలే వెళ్లు."

"నాన్నారనికూడా పిలుస్తావే అమ్మా?"

"ఆఁ"

"ఇదోవస్తున్నా. నాన్నారూ?"

*  *  *

"అబ్బబ్బ ఈకాగితాలు అన్నీతీసి అల్లరిచేయకు, పాపాయి!"

"నాకూకాయితాలు యియ్యి నాన్నా."

"ఇస్తే యేంచేస్తావు?"

"ఏంచేస్తానా? లాచుకుంటా."

"ఇప్పుడుకాదు, తర్వాత యిస్తా. ఇప్పుడు నీవు యిక్కడినుంచి వెళ్లి చిలకతో ఆడుకో."

"నేను చిలకతో ఆలుకోను. లాచుకుంతాను. కాయితాలు యియ్యి నాన్నా."

"ఏంరాస్తావు నీ మొఖం."

"బొమ్మ లేచుకుంతాగా."

"పట్టుకుంటే వదలవు అన్నిటికి. ఎవర్రా బాబూ ఈబల్లమీద సిరా వొలకపోసింది?"

"నేనుకాదు నాన్నా. ఇందాకనీవు బయటికివెళ్లి నప్పుడు పాపాయి కుర్చీమీదక్కేడు."

"ఏంపాపాయి నీవేనా?"

"మరే. ఇందాకేకుచ్చీలో యెక్కానా చెయ్యి తగిలి పలిపోయింది నాన్నా—"

"నీవు మహాఅల్లరిచేస్తున్నావు. కొడతా రానిన్ను."

"కొత్తకు నాన్నా! నేను పాపాయిని గదూ? నాకు నొప్పెత్తదూ? చాలవేఅమ్మ నాన్న కాకితా లివ్వడంలేదే."

"ఇందతీసుకుపో."

"అయి యిదుగో కాకితం అమ్మా! నాన్న మంచి వాడుకాడే. నువ్వేమంచిదానవు అమ్మా! నన్నుముద్దు పెట్టుకోవు అమ్మా?"

*  *  *

"అమ్మతో లెప్పనా అన్నయ్యా?"

"ఏంచెపుతావు?"

"నువ్వేయితూల్లో చదువుకోలేదని."

"చెప్పకు పాపాయి!"

"లెపుతా."

"అయితే నీసంగతి నేచెపుతా."

"అమ్మా, అమ్మా, అన్నయ్యేయితూల్లో చదువుకో లేదే."

"అమ్మా, అమ్మా బిస్కెట్లు అన్నీ యెదటింటి పిల్లలకి పెట్టాడే తమ్ముడు."

"ఉండు నీవే చదూకోకుండా దీపంతగ్గిస్తా."

"దీపంతగ్గిస్తే నేకొడతా."

"నేఅమ్మతో లెపుతా."

"నేమాత్రంచెప్పలేనూ?"

"తూడవేఅమ్మ అన్నయ్య."

"బిస్కెట్లు అందరికీ పెడుతున్నాడే తమ్ముడు"

"నిజమేనా పాపాయి?"

"పెత్తానే."

"ఎందుకుపెట్టావు."

"వాల్లుయేలుత్తుంటే పెత్తానే."

"ఏడుస్తూంటే నీవు పెట్టడంయెందుకు?"

"నేయేలుత్తుంటే నువ్వు పెలతావుగా?"

"పెడితే"

"అందుకనీ నేనూ వాల్లుయేలుత్తూంటే పెత్తా."

"పెడితే ఊరుకున్నారా?"

"ఆఁ. అది తింతూ తూలుకున్నారే" అన్నాడు నవ్వుతూ.

"అదుగో దీపంజోలికి వెళ్లక అన్నయ్యని చదువు కోనీ నీవు నాదగ్గిరికిరా."

*  *  *

"ఇంతసేపేమిరా బాబూ? పాపాయి! అల్లరి చేశావా?"

"అక్కలే మేమే ఓలమాసాచూశామేఅమ్మా!"

"నువ్వుండరాతమ్ముడు నేచెపుతాను."

"నూ లెప్పు"

"ఏమిటిరాఅది?"

"నేనూ, తమ్ముడూ, ఇంకాపిల్లలు అంతాకలిసి ప్రక్కసందులో పెద్దమామిడిచెట్టువుందే అక్కడికి వెళ్లాము."

"వెళ్లి యేంచేశారు?"

"దానిక్రింద అంతాకూర్చున్నాం. కూర్చుని ఒక పిల్లాడే చెట్టుపైని చూచి కొమ్మలనిండా చిలకలు వున్నాయిఅన్నాడే. నేనూ మాయింట్లో పంజరంలో ఇట్లాంటిచిలకవుంది, దానికి మాఅమ్మమాటలు నేర్పింది, అదిబాగామాట్లాడుతుంది. మాతమ్ముడుదాంతో ఆడుకుంటూవుంటాడనిచెప్పానే. నేను అంటూండగానే కొమ్మమీదకూర్చున్న చిలకల్లో ఒకటి క్రింద పడి పోయిందే. దానికోసరం తక్కినచిలకలు అన్నీ దాని చుట్టూచేరి అరుస్తూవుంటేచూస్తూ కూర్చున్నామే."

"ఇత్తాపడిపోయిందే అమ్మా!"

"అదేమిటిరా పాపాయి! పంజరంలో చిలకని వదలిపెట్టేవు?"

"కాదే అమ్మా—నే నే......అబ్బ! అన్నయ్య కొడుతున్నాడే అమ్మాచూడు."

"వాడికేం తెలుసురా పాపం? అట్లా కొడతావు చిట్టివాణ్ణి! పోనీలే. రేపుమీనాన్నగారితో చెప్పి బజారునుంచి యింకోచిలక తెప్పించుకుందుగాని. పాపాయి! నావొళ్లోకూర్చో. అమ్మ అల్లరిచెయ్యకూడదమ్మ మరి."

"అయితే అమ్మా! ఆచెట్టునుంచి పడ్డచిలక చచ్చి పోయిందా యేమిటేఅమ్మా?"

"కాబోలు బాబూ! నువ్వుచూడలే?"

"అమ్మా! మనతిలకే ఆచచ్చిపోయిన చిలకని చూడ్డానికెళ్లిందే-కాదేఅమ్మా?"

"అవునలే యేంమాటలు నేర్చేవురా పాపాయి! ముద్దేది? ఒకముద్దేది?"

# కుంతీసందేశము

శ్రీమతి స్థానాపతి రుక్మిణమ్మగారు

కలుషపు జూదకార్యమునగాసిలి రాజ్యపదచ్యుతిన్ యశః
కలనములేక వైభవసుఖమ్ముదొరంగియు జ్ఞాతిహేళనో
కులకు కృశించి దైన్యమున ఘోరవనాంతరవాసులౌటచే
తోలివిలపించి మాధవునితో దెగువాడితినుమ్ము ధర్మజా!
పదివేలేన్గులతో సమానబలమున్ ప్రఖ్యాతశౌర్యాదిసం
పదలన్ గ్రాలెడు భీమసేను డకటా! ప్రాణావశిష్టుండునై
పదిమూడేండ్లు వనమ్ములన్ దిరిగె నేప్రారబ్ధమోయంచు మున్
కదనోత్సాహముబుట్టగా పలికితిన్ కాలానుగుణ్యంబుగన్.
భయదశాత్రవమథను డీపార్థుడెలమి
పార్వతీశునిమెప్పించి పాశుపతము
వడసి కారడవులబడి బడలిపోయి
వగలబొగులంగ జూచి యే దెగువజెపితి.
అతిసుకుమారులు పిన్నలు
మతిమంతులు గతపితరులు మాద్రీతనయుల్
ధృతిచెడి పేరాకలిచే
వెతము కృశింపన్నొడివితి సంగ్రామవిధుల్.